ఘనంగా ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు

హైదర్‌నగర్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడపుల్ గాస్పల్ చర్చిలో పాస్టర్ రెవ డాక్టర్ పి.ఇశ్రాయేల్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్‌లోని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సత్యరాజు, సామ్యూల్, ఎం.దేవదాసు, నాగభూషణం, పద్మమ్మ,ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా "ఘంటసాల" గారి జీవిత చరిత్ర
ఈనెల 12న ప్రతిష్టాత్మకంగా విడుదల అవుతోంది

THE BIOGRAPHICAL FILM ON "GHANTASALA GARU" IS SET FOR A PRESTIGIOUS WORLDWIDE RELEASE







ప్రేక్షకుల కోరిక మేరకు క్రింది థియేటర్లలో మరల ప్రదర్శించబడుతుంది



అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదుల వెల్లువ



ప్రజావాణిలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు



చందానగర్ సర్కిల్ కార్యాలయంలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఉపకమిషనర్ శశిరేఖ

గచ్చిబౌలి,డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోనల్, సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎన్నడూ లేనివిధంగా అక్రమ నిర్మాణాలపై ప్రజల నుంచి భారీ ఫిర్యాదులు వచ్చాయి. అక్రమ కట్టడాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడ్డారు. సుదర్శన్‌నగర్‌లో ఎప్పుడో నిర్మించిన నివాస భవనా లు నేడు వాణిజ్య సముదాయాలుగా వెలుస్తున్నాయని ఈ విషయాన్ని కాలనీ వాసులు ఎన్నోసార్లు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సోమవారం ప్రజావాణిలో సుదర్శనగర్‌లో శేఖర్‌సాగర్ నాలుగు ఫిర్యాదులు అందజేశారు. సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ పార్కులో దేవాలయం నిర్మిస్తున్నారని, దీంతో పక్కనే ఉన్న తమకు అరిష్టం జరుగుతుందని వెంకటేశ్వరనగర్‌కాలనీ వాసులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అనుమతులకు మించి జీ+2 అనుమతులు తీసుకుని 6 అంతస్తులు నిర్మించారని కాలనీకి చెందిన శ్రీనివాస్, ఆంజనేయులు ఫిర్యాదు చేశారు. శ్రీరాంనగర్, కొండాపూర్, అంజయ్యనగర్, రాఘవేంద్రకాలనీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ ప్రశాంతి మాట్లాడుతూ, అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి నిర్మాణాలను సీజ్ చేస్తామని తెలిపారు. ఇప్పటికే శాఖ అధికారులకు నోటీసులు పంపించామని, పరిశీలించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సత్వరమే పరిష్కరించాలి : ఉప కమిషనర్

చందానగర్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ అన్నారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి జరిగింది. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు-07, రెవెన్యూ01, ఇంజనీరింగ్-04, శానిటేషన్-01, ఎంటమాలజిస్ట్ విభాగానికి సంబంధించిన-01లకు ఫిర్యాదులను ఉప కమిషనర్‌కు అందజేశారు.



స్వచ్ఛ హైదరాబాద్ రన్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

'స్వచ్ఛ హైదరాబాద్' రన్ పోస్టర్ ఆవిష్కరణ

హైదర్‌నగర్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): ఇగ్నైట్ విద్యాసంస్థలు, అవంతిక కన్‌స్ట్రక్షన్స్ సంయుక్త ఆధ్వర్యంలో జగన్ ఫిట్‌నెస్ స్టూడియో సౌజన్యంతో జనవరి 4న 'స్వచ్ఛ హైదరాబాద్ రన్' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సోమవారం నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, గచ్చిబౌలి సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 5గంటలకు 3కే, 5కే ఫన్‌రన్, 2కే, 5కే, 10కే టైమ్డ్‌రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత వంటి అంశాలపై ఈ రన్ నిర్వహించడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో ఇగ్నైట్ విద్యాసంస్థల చైర్మన్ రమేష్, అవంతిక కన్‌స్ట్రక్షన్స్ అధినేత శ్రీనివాసరెడ్డి, జగన్ ఫిట్‌నెస్ స్టూడియో నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి, నాయకులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల





ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల





పుష్పాలంకరణలో లక్ష్మీగణపతి

చందానగర్, డిసెంబరు8: (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ లక్ష్మీగణపతి దేవాలయంలో సంకట హర చతుర్థి సందర్భంగా సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం, పుష్పాలంకరణ అనంతరం సిద్ధి, బుద్ధి సమేత లక్ష్మీగణపతి స్వామికి ఆగమన శాస్త్రయుక్తంగా కల్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ యు.వి.రమణమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు మురళీధర్‌శర్మ, భక్తులు ఉన్నారు.



స్వామి వారికి పంచామృతాభిషేకాలు

విజేతలకు కరాటే బెల్టుల ప్రదానం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కరాటే విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో పాటు క్రమశిక్షణ కూడా అవసరమని వక్తలు తెలిపారు. ఆదివారం కేపీహెచ్‌బీ ధనలక్ష్మి సెంటర్ గ్రౌండ్‌లో రెంజుకీ షటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. కేపీహెచ్‌బీ నుంచి 20 మంది, వివిధ ప్రాంతాల నుంచి 80 మంది హాజరైనట్లు బ్లాక్ బెల్ట్ థర్డ్ డాన్ మల్లారి రాకేష్ తెలిపారు. న్యాయవాదులు విజిత్ వర్మ, జోయెల్ అభిలాష్, నాయకులు జాన్ మోజెస్, జిమ్ ట్రైనర్ గిరి హాజరై పోటీలను తిలకించి విజేతలకు బెల్టులను ప్రదానం చేశారు.

విశ్రాంత కల్నల్ ఇంట్లో దోపిడీ కేసు.. ఐదుగురి అరెస్ట్

(5వ పేజీ తరువాయి)

నేపాల్‌లో ఉన్నట్లు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి రాజ్ బహదూర్‌తోపాటు మహేంద్ర బహదూర్ సాహి (39), షెర్నే బహదూర్ కామీ(40), అమిత్ బిస్కురమ్మ (22), సుభాష్ తమాట (19)ను అరెస్టు చేశారు. వారి నుంచి 73.35 గ్రాముల బంగారు నగలు, 22.90 గ్రాముల వెండి వస్తువులు, రోలెక్స్ వాచ్, రూ. 43,050, ఐదు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. రేఖదేవి, ఉమేష్ సాహి, ఉపేంద్ర సాహి, మహేష్ సునార్, సురేష్‌సింగ్, నేత్రసాహి, ప్రేమ్‌సింగ్, బిరేందర్ సాహి పరారీలో ఉన్నారని డీసీపీ తెలిపారు.

రోజూ 300 మంది..

(5వ పేజీ తరువాయి)

ఉంటున్నాయి. ప్రతీ ఏడాది 20 వేలమంది టీకాలు వేసుకుంటున్నారు.

- నారాయణగూడ ఐపీఎంకు ఈ ఏడాది ఇప్పటి వరకు 33,765 మంది కుక్కకాటు బాధితులకు వ్యాక్సిన్ ఇచ్చారు. ఐపీఎంను ప్రతీనెల 2,200 నుంచి 2,600 మంది కుక్కకాటు బాధితులు ఆశ్రయిస్తున్నారు.
- హయత్‌నగర్ ఆస్పత్రిలో నెలకు 400 మంది చికిత్స పొందుతున్నారు. వనస్థలిపురం ఆస్పత్రికి నెలకు 275-300 మందికి కుక్కకాటు టీకాలు వేస్తున్నారు.
- రాజేంద్రనగర్ ఆరోగ్య కేంద్రంలో నెలకు 90-100 మంది, హయత్‌నగర్ నెలకు 300 మంది టీకాలు వేయించుకుంటున్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి.
- శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, దుండిగల్, షాపూర్‌నగర్, సూరారం ఆరోగ్య కేంద్రాలకు రోజుకు 5 నుంచి 10 మంది కుక్కకాటు బాధితులు వెళ్తున్నారు.
- పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోజుకు పది మందికిపైగా కుక్కకాటు బాధితులు వ్యాక్సిన్లు వేయించుకుంటున్నారు.
- కింగ్‌కోఠి, అమీర్‌పేట ప్రభుత్వ జిల్లా ఆస్పత్రులు, కొండాపూర్, వనస్థలిపురం, హయత్‌నగర్ ఆస్పత్రులతోపాటు, కుత్బుల్లాపూర్, దుండిగల్, షాపూర్‌నగర్, సూరారం, శేరిలింగంపల్లి, హఫీజ్‌పేట, రాయదుర్గం ఆరోగ్య కేంద్రాలలో కుక్కకాటుకు వ్యాక్సిన్ వేస్తున్నారు.
- ఫీవర్ ఆస్పత్రికి రేబిస్ బాధితుల సంఖ్య పెరుగుతుంది. ప్రతీ నెల ఒకరిద్దరు ఆస్పత్రిలో చేరుతున్నారు.
- బాధితులకు ఫీవర్ ఆస్పత్రిలో లైఫ్ సేవింగ్ టీకాలు ఇమ్యునోగ్లోబిన్ వ్యాక్సిన్ వేస్తున్నారు.

5ఎకరాలు.. రూ.600 కోట్లు

(5వ పేజీ తరువాయి)

చేయడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు చర్యలకు శ్రీకారం చుట్టారు. రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ పరిధిలోని మక్తామహబూబ్‌పేట సర్వే నంబరు 44/5లో ఐదెకరాల ప్రభుత్వ భూమి ఉంది. సర్వే నంబరును 44/4గా మార్చి ఐదెకరాల సర్కారు స్థలాన్ని కబ్జా చేసినట్టు హైడ్రా విచారణలో గుర్తించారు. మైనింగ్‌కు ఇచ్చిన భూమిలో మొదట కారు వాషింగ్ సెంటర్ ఏర్పాటుచేసి.. క్రమేణా మొత్తం స్థలం కబ్జా చేసినట్టు తేల్చారు. మైనింగ్‌కు ఇచ్చిన గడువు పెంచాలని దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ తిరస్కరించడంతో కబ్జాకాండకు తెరతీశారు. సర్వే నంబరు మార్చి ఆక్రమించారు. 2013 లోనే శేరిలింగంపల్లి తహసీల్దార్ నోటిసులు ఇచ్చి షట్లర్లు తొలగించారు. కూన సత్యంగౌడ్, అశోక్‌బాబు కబ్జాకు పాల్పడ్డారని, వారి వెనుక బడాబాబులు ఉన్నారని హైడ్రా పేర్కొంది. భూమి తమదని చెబుతున్న వారి వద్ద ఎలాంటి డాక్యుమెంట్లు లేవు. వేరే వాళ్లతో అగ్రిమెంట్ చేసుకున్నట్టు చెబుతున్నారు. అగ్రిమెంట్ చేసింది ఎవరన్నది తేలాల్సి ఉంది. ఈ క్రమంలో సర్కారు భూమిగా నిర్ధారణకు వచ్చిన హైడ్రా.. స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసింది. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డు ఏర్పాటు చేశారు. కబ్జా చెర విడిపించిన స్థలంలో 18 షట్లర్లు ఉండగా.. ఒక్కో షట్టర్ నుంచి నెలకు రూ.50 వేల అద్దె వస్తున్నట్లు హైడ్రా గుర్తించింది. ప్రైవేటు బస్సులకు పార్కింగ్ ద్వారా నెలకు రూ.8 లక్షల ఆదాయం వస్తున్నట్టు నిర్ధారణకు వచ్చారు. ఆక్రమణకు గురైన నాచారంలోని తెలంగాణ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ భూములను చెర విడిపించింది హైడ్రా కార్పొరేషన్‌కు 29/1, 30 సర్వే నంబర్లలోని 23.28 ఎకరాల భూమిని గతంలో ప్రభుత్వం కేటాయించింది. దుర్గానగర్, కమలానగర్, బాబానగర్ వైపు నాలుగు ఎకరాల భూమి కబ్జాకు గురైంది. ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ఫిర్యాదు మేర కు హైడ్రా రంగంలోకి దిగింది. ఆక్రమిత భూమిలో ఇప్పటికే నివాసాలు ఉన్నవి మినహాయించి షెడ్లు, ప్రహరీలు, స్క్రాప్ దుకాణాలు తొలగించారు. లావణ్య అనే మహిళ తప్పుడు పత్రాలతో రెండెకరాల్లో ప్లాట్లు చేసి విక్రయించినట్టు గుర్తించారు. ఆగ్రోస్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న రాజుతో కలిసి మరో 1200 చదరపు గజాల స్థలం ఆక్రమించినట్టు తేల్చారు. ఆమెపై పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. మహేందర్ 2 వేల చదరపు గజాలు ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్మాడు. కొంత మేర షెడ్లు వేసి అద్దెకిచ్చాడు. వీటిని హైడ్రా నేలమట్టం చేసి.. భూమిని స్వాధీనం చేసుకుంది.

బాలానగర్ పీహెచ్‌సీని నూతన భవనంలోకి మార్చాలి

● జాగృతి అధ్యక్షురాలు కవిత



బాలానగర్ పీహెచ్‌సీలో స్థానికులతో మాట్లాడుతున్న జాగృతి అధ్యక్షురాలు కవిత

కూకట్‌పల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పీహెచ్‌సీని కేపీహెచ్‌బీ కాలనీలో నిర్మిస్తున్న భవనంలోకి మార్చాలని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట కవిత డిమాండ్ చేశారు. జాగృతి జనంబాటలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు బాలానగర్ పీహెచ్‌సీని సందర్శించారు. అక్కడున్న వైద్యులను కలిసి వసతులపై ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న గర్భిణులు..రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని అందువల్ల ఇక్కడ పనిచేస్తున్న వైద్య సిబ్బందిపై ఒత్తిడి ఎక్కువగా ఉందన్నారు. అక్కడ ప్రాంగణంలో అపరిశుభ్రత ఉండటంపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.



కూకట్‌పల్లి వై-జంక్షన్‌లో బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావును అడ్డుకునేందుకు ప్రయత్నించిన జాగృతి కార్యకర్తలు

ట్రాఫిక్ సీఐ ముట్టడికి యత్నం

● సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు

కూకట్‌పల్లి, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి వై-జంక్షన్‌లో బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు జాగృతి కార్యకర్తలపై దుర్భాషలాడారంటూ జాగృతి కార్యకర్తలు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సీఐని ముట్టడించే ప్రయత్నం చేశారు. వివరాల్లోకి వెళితే.. కూకట్‌పల్లి వై-జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు కవిత అక్కడికి చేరుకున్నారు. సమీపంలోనే డీజే వాహనంతో పాటు జాగృతి కార్యకర్తలకు సంబంధించిన ద్విచక్రవాహనాలు రోడ్లపై ఉండటంతో ట్రాఫిక్ సీఐ వాహనాలు తీయాలంటూ సూచించారు. దాంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కార్యకర్తలను ట్రాఫి క్ సీఐ దుర్భాషలాడారంటూ క్షమాపణ చెప్పాలని ఒక్కసారిగా అడ్డుకునే ప్రయ త్నం చేశారు. అంతలోనే కవిత వెళ్లిపోవడంతో జాగృతి కార్యకర్తలు అక్కడ్నుంచి నిష్క్రమించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు వస్తుండటంతో అక్కడున్న వాహనాలు రోడ్డుపక్కన పెట్టాలని సూచించమే తప్ప తాను ఎవరినీ దుర్భాషలాడలేదని బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు.



ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, పాస్టర్లు

ఘనంగా ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు

హైదర్‌నగర్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడపుల్ గాస్పల్ చర్చిలో పాస్టర్ రెవ డాక్టర్ పి.ఇశ్రాయేల్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని క్రైస్తవలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎం.సత్యరాజు, ఎం.సామ్యూల్, ఎం.దేవదాసు, ఈ.నాగభూషణం, పద్మమ్మ, ఎంపీ రాజు, పి.ఎలీషా, డాక్టర్ జి.సుమన్, ఎం.విక్టర్, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.



స్వచ్ఛ హైదరాబాద్ రన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

'స్వచ్ఛ హైదరాబాద్ రన్' పోస్టర్ ఆవిష్కరణ

హైదర్‌నగర్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): ఇగ్నైట్ విద్యాసంస్థలు, అవంతిక కన్‌స్ట్రక్షన్స్ సంయుక్త ఆధ్వర్యంలో జగన్ ఫిట్‌నెస్ స్టూడియో సౌజన్యంతో జనవరి 4న 'స్వచ్ఛ హైదరాబాద్ రన్' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సోమవారం నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, గచ్చిబౌలి సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 5గంటలకు 3కే, 5కే ఫన్‌రన్, 2కే, 5కే, 10కే టైమ్డ్‌రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత వంటి అంశాలపై ఈ రన్ నిర్వహించడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో ఇగ్నైట్ విద్యాసంస్థల ఛైర్మన్ రమేష్, అవంతిక కన్‌స్ట్రక్షన్స్ అధినేత శ్రీనివాస రెడ్డి, జగన్ ఫిట్‌నెస్ స్టూడియో నిర్వాహకులు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణం నిలిపిన మార్షల్



శివకుమార్‌ను అభినందిస్తున్న సైబరాబాద్ జాయింట్ సీపీ

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సీపీఆర్ చేసి ఓ వ్యక్తి ప్రాణం నిలిపిన జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్ శివకుమార్‌ను సోమవారం సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, జాయింట్ సీపీ, ట్రాఫిక్ డా.గజరావు భూపాల్‌లు అభినందించారు. వివరాల్లోకి వెళితే.. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూరారం చౌరస్తాలో రహీం అనే వ్యక్తి శుక్రవారం ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్ శివకుమార్ వెంటనే స్పందించి అతడికి సీపీఆర్ చేశాడు. కొద్ది సేపటికి అతడు స్పృహలోకి రావడంతో, శివకుమార్ అతణ్ణి పక్కనే ఉన్న దవాఖానకు తరలించారు. శివకుమార్ సకాలంలో స్పందించి సీపీఆర్ చేయడం, ఆ తర్వాత వైద్యులు చికిత్స అందించడంతో రహీం కోలుకున్నాడు. పోలీసులు శాంతి భద్రతలను కాపాడడంలోనే కాదు ఇలాంటి సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలని సీపీ పోలీసులకు సూచించారు.



జాగృతి జనం బాటలో విద్యార్థులతో కరచాలనం చేస్తున్న కవిత
- కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ (ఆంధ్రజ్యోతి)



ఇళ్ల మధ్యలో మురుగునీటిని చూపిస్తున్న స్థానికులు



25వ బ్లాక్ చుట్టుముట్టిన డ్రైనేజీ నీరు



ప్రమాద భరితంగా మారిన మ్యాన్‌హోల్ గుంత

వామ్మో.. వాంబే కాలనీ!

అపరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్ వాంబే కాలనీ

ఇళ్లను చుట్టిముట్టిన మురుగునీరు

రోగాలపాలవుతూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్న ప్రజలు

పాఠశాల దారిలో నిత్యం అవస్థలే



ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారిలో విద్యార్థులు నిత్యం అవస్థలు ఎదుర్కొంటున్నారు. మురుగునీరు, చెత్తతో నిండి ఉండటం వల్ల అనారోగ్యాల పాలవుతున్నాం. ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. డ్రైనేజీ గుంత ప్రమాదకరంగా మారింది.

- మురళి, కాలనీ అధ్యక్షుడు

ఇళ్లలోకి డ్రైనేజీ నీరు



మ్యాన్ హోల్ పగిలి పెద్ద గుంతగా మారి ప్రమాదభరితంగా మారింది. మూడు నెలలుగా మా గోడు ఎంత మంది అధికారులకు చెప్పినా పట్టించుకున్న వారే లేరు. 25వ బ్లాక్ చుట్టూ డ్రైనేజీ నీరు ఇళ్లలోకి వస్తున్నాయి.

- ప్రతిమ, గృహిణి

హైదర్‌నగర్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): అధికారులు, నాయకుల నిర్లక్ష్యం.. కాలనీ వాసులకు శాపంగా మారింది. వాంబేకాలనీలో ఎక్కడి సమస్యలు అక్కడే తాండవిస్తూ అపరిశుభ్రతకు నిలయంగా మారింది. మురుగు, వ్యర్థాలు ఎక్కడికక్కడ పేరుకుపోవడంతో దోమలు, రోగకారక క్రిములు పెరిగిపోతున్నాయి. దీంతో కాలనీ వాసులు ఆస్పత్రుల చుట్టూ చక్కర్లు కొట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్‌కాలనీ డివిజన్ వాంబేకాలనీ గృహాల మధ్య చెత్త, డ్రైనేజీ మురుగులో కలిసిపోయి పరిసర ప్రాంతాలు కంపుకొడుతున్నాయి. నెలల తరబడి మురుగు నిల్వఉండటంతో పందులు, దోమలకు ఆవాసాలుగా మారా యి. డివిజన్‌లో జీహెచ్ఎంసీ తరపున చెత్త తొలగించి తరలించేందుకు నెలకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ఉన్నతాధికారులు చెబుతున్నా.. కిందిస్థాయిలో ఆచరణ లేక అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

ఇళ్లల్లో ఉండలేకపోతున్నాం

ఆల్విన్‌కాలనీ డివిజన్ వాంబేకాలనీలో మురుగులోనే స్థానికులు సహవాసం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా 25వ బ్లాక్ చుట్టూ డ్రైనేజీ నీరు ఇళ్లలోకి చేరి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు మ్యాన్‌హోల్ పగలడంతో గుంత ఏర్పడి ప్రమాదభరితంగా తయారైంది. ఇప్పటికే ఈ గుంతలో పడి పలువురు గాయాలపాలయ్యా రు. అనారోగ్య పరిస్థితుల్లో సుమారు 20 కుటుంబాలు ఇళ్లకు తాళాలు వేసి వేరే ప్రాంతాలకు వెళ్లగా, మరికొంతమంది అద్దెలకు ఇచ్చారు.

మురుగునుంచే వెళ్లాల్సిన దుస్థితి

శివనగర్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నిత్యం పాఠశాలకు ఈ మురుగులోనుంచే వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. డ్రైనేజీ పొంగుతోందని అధికారులకు ఫిర్యాదు చేసినా కూకట్‌పల్లి, గాజులరామారం సర్కిల్ సిబ్బంది పట్టించుకోకపోవడం చిన్నారుల పాలిట శాపంగా మారింది.

ఇందిరానగర్‌లో ఉద్రిక్తత!



ఇందిరానగర్ కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు



డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభించిన జలమండలి అధికారులు

డ్రైనేజీ పైపులైన్ పనులు అడ్డుకున్న పోలీసులు

అడ్డుకుంటే ఊరుకోం : ఎమ్మెల్యే కృష్ణారావు

జలమండలి వివరణతో తిరిగి పనులు ప్రారంభం

కూకట్‌పల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో డ్రైనేజీ పైపు పనులపై సోమవారం ఉద్రిక్తత నెలకొంది. జలమండలి అధికారులు కొత్త డ్రైనేజీ పైపులైన్ వేసేందుకు తవ్వకాలు ప్రారంభించగా.. ఐడీపీఎల్ సంస్థకు చెందిన అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు పనులను ఆపివేశారు. విషయం తెలుసుకున్న స్థానికులు వందలాదిగా అక్కడకు చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆ తర్వాత కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి అక్కడకు చేరుకున్నారు.

దేనికైనా సిద్ధం: ఎమ్మెల్యే కృష్ణారావు

పేదలకు అండగా ఉంటామని, పైపులైన్ పనులు అడ్డుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని, దేనికైనా సిద్ధమేనని ఎమ్మెల్యే కృష్ణారావు తేల్చి చెప్పారు. ఇందిరానగర్ భూములు ఐడీపీఎల్‌కు చెందినవి కాదని, వెంటనే డ్రైనేజీ పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే కృష్ణారావు డిమాండ్ చేశారు. 20ఏళ్లుగా కాలనీవాసులు ఇక్కడే నివాసముంటున్నారని, ఐడీపీఎల్ అధికారులు పనులను అడ్డుకోవాలని చూడడం సరికాదన్నారు. జలమండలి డీజీఎం శివ, ఏఈ సతీష్‌లు అక్కడకు చేరుకుని ఎమ్మెల్యేతో, బాలానగర్ ఎస్‌హెచ్ఓ నర్సింహరాజుతో మాట్లాడారు. 300 మీటర్ల పైపులైన్ పనులు అధికారికంగా మంజూరయ్యాయని, ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు కొత్త డ్రైనేజీ పైపులైన్లు వేస్తున్నామని చెప్పారు. జలమండలి అధికారుల సమాధానం విన్న పోలీసులు అక్కడ్నుంచి వెళ్లిపోయారు.

వైశ్యాబ్యాంక్ కాలనీలో సమస్యలు పరిష్కరిస్తాం : కార్పొరేటర్ ముద్దం

కూకట్‌పల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): 119 వైశ్యాబ్యాంకు కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. సోమవారం ఓల్డ్ బోయినపల్లిలోని వైశ్యాబ్యాంక్ కాలనీలో కాలనీవాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను వారు ఏకరువు పెట్టారు. పార్కులు మౌలిక వసతులు కల్పించాలని, వీధిదీపాలు.. ఐమాక్స్ ఏర్పాటుచేయాలని, పార్కు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. దాంతో స్పందించిన వారు అవసరమైన చోట వెంటనే లైట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. పార్కులో ఇతర అభివృద్ధి పనులను దశలవారీగా అభివృద్ధిచేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ నిఖిల్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, సూపర్‌వైజర్ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

వేద మరిన్ని పతకాలు సాధించాలి: కార్పొరేటర్



ఓల్డ్‌బోయినపల్లిలో కిక్‌బాక్సింగ్‌లో బంగారుపతకం సాధించిన వేదను సన్మానిస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

కిక్ బాక్సింగ్ పోటీలలో రాణించి బంగారు పతకం సాధించిన క్రీడాకారిణి వేద రాబోయే రోజుల్లో మరిన్ని పతకాలు సాధించి దేశానికి పేరు తీసుకురావాలని ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. 119 డివిజన్ పరిధిలోని ముద్దం ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్న పంతంగి గీతా లక్ష్మీపతి కుమార్తె వేద ఈనెల 6, 7 తేదీలలో నిర్వహించిన కిక్‌బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించింది. కిక్‌బాక్సింగ్‌లో బంగారు పతకం సాధించిన వేదను శాలువ కప్పి సత్కరించారు.

ప్రైవేటు హాస్టల్స్‌పై చర్యలు తీసుకోవాలి : బీజేపీ

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : బాలాజీనగర్ డివిజన్ పరిధిలో ప్రైవేటు హాస్టల్స్ వల్ల నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ మేరకు సోమవారం జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈడబ్ల్యూఎస్, ఎల్ఐజీ గృహాల్లో హాస్టల్స్ ఏర్పాటు చేయడం వల్ల అంబులెన్స్, వాటర్ ట్యాంకర్, నివాసితుల వాహనాల పార్కింగ్ వంటి సమస్యలు ఉన్నాయన్నారు. రోడ్లపైన వాహనాలు నిలపకుండా, సంబంధిత హాస్టల్స్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. కార్యక్రమంలో వేణుగోపాల్, నాగలక్ష్మి, పద్మావతి, నాగేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, రాణి, వరప్రసాద్, సాయి శివరావు, భాస్కర్, శంకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వినోద్‌కుమార్ గౌడ్



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్ఈ చిన్నారెడ్డి

జీహెచ్ఎంసీ ప్రజావాణికి 40 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 40 ఫిర్యాదులు అందాయి. ఇందులో టౌన్‌ప్లానింగ్-24, ఇంజనీరింగ్-12, ఎలక్ట్రికల్, యూబీడీ, శానిటేషన్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున అందినట్లు ఎస్ఈ చిన్నారెడ్డి తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన జోనల్ అధికారులు వాటిని ఆన్‌లైన్ చేసి సంబంధిత అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు.



నిరసన వ్యక్తం చేస్తున్న మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీసీ విద్యార్థి జేఏసీ ఛైర్మన్ రామకృష్ణ

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ విద్యార్థి జేఏసీ ఛైర్మన్ వేముల రామకృష్ణ

కవాడిగూడ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ విద్యార్థి జేఏసీ ఛైర్మన్ వేముల రామకృష్ణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయ సమీపంలో వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, వేముల రామకృష్ణ విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మిట్ల పేరుతో రూ.వేల కోట్లు వృథా చేయడం కాదని విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆలోచించాలని సూచించారు. రాష్ట్రంలోని 12.75లక్షల మంది విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజుల బకాయిలు దాదాపు రూ.10వేల కోట్లు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఫీజులు కట్టాలని ఒత్తిడి తీసుకువస్తున్నాయని అన్నారు.

సీపీఎస్ అమలు కోసం అధ్యాపకుల ర్యాలీ

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అధ్యాపకులు సోమవారం ఆర్ట్స్ కళాశాల నుంచి పరిపాలనా భవన్ వరకు ర్యాలీ నిర్వ హించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేష్ రెడ్డి, ఓఎస్‌డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్‌లకు వినతిపత్రం అందజేశారు. ప్రొఫెసర్లు చంద్రశేఖర్, శ్రీనివాసు లు, కాశీం, లావణ్య, మల్లేశం, వెంకటలక్ష్మి, కొండా నాగేశ్వర్ సీపీఎస్ అమలు అత్యవసరాన్ని వివరించారు. ఏడాది నుంచి విద్య, పరిశోధన, మౌలిక సదుపాయాల్లో ఓయూ పురోగతి సాధించిందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు వీసీ కుమార్ చేస్తున్న కృషిని ప్రశంసించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 29, వంకాయ 23, బెండకాయ 55, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 50, కాకరకాయ 35, బీరకాయ 38, క్యాబేజీ 19, బీన్స్ 50, క్యారెట్ 40, గోబి పువ్వు 30, దొండకాయ 30, చిక్కుడు కాయ 35, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 23, క్యాప్సికం 45, ఆలుగడ్డ 21, కీర 14, దోసకాయ 25, సొరకాయ 22, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 12-16, మునగ కాయలు 20-24, పచ్చిబఠాణి 80, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 200, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 100, పర్వల్ రూ.65, పల్లి కాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

రేపు భగత్‌సింగ్‌నగర్ ఎన్నికలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఐడీపీఎల్ వర్కర్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (భగత్‌సింగ్‌నగర్) ఎన్నికలు ఈనెల 10న నిర్వహించనున్నారు. ఫేజ్-1, ఫేజ్-2, బాచుపల్లిలోని వెంచర్-2లో నివాసం ఉంటున్న 474 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. సొసైటీలో 9 మంది డైరెక్టర్ల కోసం కాలనీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. సొసైటీ సభ్యత్వంతో పాటు ఏదైనా గుర్తింపు కార్డు ఉన్న వారు మాత్రమే ఓటు వేయడానికి అర్హులని ఎన్నికల అధికారి నాగలింగా చారి తెలిపారు.


విజేతలకు కరాటే బెల్టుల ప్రదానం



కరాటే బెల్ట్ విజేతలతో నిర్వాహకులు, అతిథులు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కరాటే విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో పాటు క్రమశిక్షణ కూడా అవసరమని వక్తలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం కేపీహెచ్‌బీ ధనలక్ష్మి సెంటర్ గ్రౌండ్‌లో రెంజుకీ షటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. కేపీహెచ్‌బీ నుంచి 20 మంది, వివిధ ప్రాంతాల నుంచి 80 మంది హాజరైనట్లు బ్లాక్ బెల్ట్ థర్డ్ డాన్ మల్లారి రాకేష్ తెలిపారు. న్యాయవాదులు విజిత్ వర్మ, జోయెల్ అభిలాష్, నాయకులు జాన్ మోజెష్, రంజిత్, జిమ్ ట్రైనర్ గిరి హాజరై పోటీలను తిలకించి విజేతలకు బెల్ట్‌లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు మల్లారి నాగేష్, ప్రధానకార్యదర్శి నవీన్, దినకర్ తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086


శతమానంభవతి
HAPPY BIRTHDAY
9
DECEMBER
Happy
BIRTHDAY
Legala
Happy Birth day to
SRI. LEGALA PRAVEEN REDDY GAARU
With best wishes from
LEGALA GROUP
SHERILINGAM PALLY


సాయిఈశ్వరాచారి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ ఈటల

సాయిఈశ్వరాచారి మృతి బాధాకరం

● ఎంపీ ఈటల రాజేందర్

జీడిమెట్ల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ఆత్మబలిదానం చేసుకున్న సాయిఈశ్వరాచారి మృతి బాధాకరమని, ఆయన త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జగద్గిరిగుట్ట బీరప్పనగర్‌లోని సాయిఈశ్వరాచారి కుటుంబ సభ్యులను ఎంపీ పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సాయం అందించారు. సాయిఈశ్వరాచారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీ ఈటల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా జనరల్ సెక్రటరీ గిరివర్ధన్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్‌యాదవ్, పున్నారెడ్డి, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ జగన్

డివిజన్ అభివృద్ధికి కృషి: కార్పొరేటర్ జగన్

జీడిమెట్ల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. సోమవారం డివిజన్‌లోని కూనమహాలక్ష్మీనగర్‌లో రూ.6లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నానన్నారు. ముందుందు మరిన్నీ అభివృద్ధి పనులు చేపడతానని హామీనిచ్చారు. కార్యక్రమంలో పాపయ్యగౌడ్, వెంకటేష్, దుర్గయ్య, శ్రీనివాస్, శివ, కేవీ రాజు తదితరులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న భగత్‌సింగ్‌నగర్ వాసులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కుత్బుల్లాపూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కారుణ్య హాస్పిటల్ సౌజన్యంతో చింతల్ డివిజన్‌లోని భగత్‌సింగ్‌నగర్‌లో సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 300 మంది ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. స్థానికుల సహకారంతో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని భగత్ సింగ్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరేందర్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, నేతలు వెంకటేశ్‌గౌడ్, సహదేవ్, రాములు, శ్రీధర్‌గౌడ్, నర్సింహ, వెంకటేశ్, రాము, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

● బీరప్పనగర్‌లో సీపీఐ నేతల నిరసన



రోడ్డు వెడల్పులో మిగిలన స్థలానికి డబ్బులు ఇవ్వాలని కాంట్రాక్టర్లు స్థానికులను డిమాండ్ చేస్తున్నారని, ఎవరూ డబ్బులు ఇవ్వకూడదని సీపీఐ నేతలు సూచించారు. ఈ మేరకు బీరప్పనగర్‌లో సోమవారం సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్ ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి పార్టీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్, నాగలక్ష్మి, లక్ష్మి, భాగ్యమ్మ, సోమేశ్వరి, సువర్ణ, బాలాజీ పాల్గొన్నారు.

- జీడిమెట్ల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి)

రోడ్డుపై మురుగు నీరు

● ఇబ్బందుల్లో వాహనదారులు, పాదచారులు


డ్రైనేజీ నీటిలో నుంచి ఇబ్బందికరంగా వెళుతున్న వాహనదారులు

నిజాంపేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నిర్మాణంలో ఉన్న బాచుపల్లి ఫ్లైఓవర్ వద్ద డ్రైనేజీ పొంగి రోడ్డుపై పారుతుంది. దీంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. సోమవారం ఉదయం డ్రైనేజీ నుంచి నీరు ఎక్కువగా రావడంతో పలు వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఫ్లైఓవర్ నుంచి గండిమైసమ్మకు, మియాపూర్‌కు వెళ్లేవారు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ తన సిబ్బందితో వచ్చి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ట్రాఫిక్ పోలీసులు స్పందించి ఎక్స్‌కవేటర్‌తో గుంతలను శుభ్రం చేయించి కంకర పోసి డ్రైనేజీ నీటి సమస్యను పరిష్కరించారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పేదలకు అందవలసిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న నాయక్ అనే వ్యక్తి బస్తీల్లో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, నిల్వ చేస్తున్నాడు. గమనించిన స్థానికులు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పలు ప్రాంతాల్లో కొనుగోలు చేసిన పది బస్తాల రేషన్ బియ్యాన్ని శనివారం తరలించేందుకు ప్రయత్నం చేస్తుండగా పోలీసులు ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యాన్ని బాలానగర్ సివిల్ సప్లై అధికారులకు అప్పగించి, దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

● మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయండి



గాజులరామారం డివిజన్ హెచ్‌ఏఎల్‌కాలనీ రోడ్ నంబర్ 3లో మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. భారీ వాహనాల రాకపోకలతోనే మ్యాన్‌హోల్ కుంగిపోయిందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదకరంగా మారిన మ్యాన్‌హోల్‌కు సంబంధిత అధికారులు వెంటనే మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- షాపూర్‌నగర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి)


డీసీ నర్సింహకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి తదితరులు


సమస్యలను జీఎం మాధవికి వివరిస్తున్న కాలనీ ప్రజలు

పరిష్కారం చూపని 'ప్రజావాణి'

అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అంటూ అధికారులు చెబుతున్నారు కానీ సమస్యలు పరిష్కరించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక్కో సమస్యపై ఐదారు సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ ఏపీహెచ్‌బీ కాలనీ జలమండలి కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్నా పరిష్కారం కావడం లేదని చింతల్, మహాదేవపురం, కుత్బుల్లాపూర్ గ్రామం ప్రాగాటూల్స్, గణేష్‌నగర్ హౌసింగ్ సొసైటీ కాలనీ వాసులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. గాజులరామారం డివిజన్ మహాదేవపురంలో తాగునీటి పైపులైన్లు, వల్లభాయ్‌పటేల్‌లో లో ప్రెషర్ తాగునీటి సమస్యపై ఫిర్యాదు చేసిన పరిష్కారం కాలేదన్నారు. సమస్యలు పరిష్కరించకుండా ప్రజావాణి ఎందుకు నిర్వహిస్తున్నారని అధికారుల తీరుపై వారు మండిపడ్డారు. ఉన్నతాధికారులు స్పందించి కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో అందిస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చూడాలని బాధితులు కోరుతున్నారు.


అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి సమస్యను వివరిస్తున్న గాంధీనగర్ యువజన సంఘం సభ్యులు

ప్రజావాణికి 12 దరఖాస్తులు

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణికి 12 దరఖాస్తులు వచ్చాయని డీసీ మల్లారెడ్డి తెలిపారు. సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని డీసీ తెలిపారు. కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

బాచుపల్లిలో చెరు వులను సుందరీకరించాలి

నిజాంపేట్: బాచుపల్లి మండలంలోని అంబీర్ చెరువు, తుర్క చెరువులను సుందరీకరించాలని సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, యాదయ్య, పొన్నకంటి దస్తగిరిలు అధికారులను కోరారు. హైడ్రా కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో అధికారులకు వారు వినతిపత్రం అందజేశారు. చెరువులను రక్షించి, సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని వారు అధికారులను కోరారు.

ఉపకమిషనర్‌కు ఫిర్యాదు

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్‌లోని భాగ్యలక్ష్మీకాలనీలో అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి డీసీ నర్సింహను కోరారు. ఈ మేరకు సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్లు 238, 243లోని ప్లాట్ నెం.415లో మూడొంతస్తులకు అనుమతి తీసుకుని ఐదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారని, భవన యజమానిపై చర్యలు తీసుకోవాలని డీసీని కాంగ్రెస్ నాయకులు కోరారు. లేని పక్షంలో సర్కిల్ కార్యాలయం ముందు స్థానికులతో కలిసి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

ఇళ్లను రెగ్యులరైజ్ చేయాలి..

జీవో 59 కింద డబ్బులు చెల్లించిన ఇళ్లను రెగ్యులరైజ్ చేయాలని గాంధీనగర్ యువజన సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు లక్ష్మీనాథ్, శ్రీనివాస్, రాజిరెడ్డి, పర్వతాలు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్లడం ఖాయం

● ఐదేళ్లలో అన్ని హామీలు అమలు చేస్తాం
● మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సోషల్‌మీడియా ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మాజీ మంత్రి కేటీఆర్ మళ్లీ అమెరికాకు వెళ్లడం ఖాయమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఆయన అన్నారు. కొంపల్లిలోని ఆయన నివాసంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లవుతుందన్నారు. ప్రజలకిచ్చిన హామీలను చాలా వరకు అమలు చేశామని, ఐదేళ్ల లోపు మిగిలిన అన్ని హామీలను అమలు చేస్తామని అన్నారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో కోల్పోయిన ఇంకా అధికారంలోనే ఉన్నట్టు ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. పది సంవత్సరాల్లో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ సోషల్‌మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం, ఈ కారు, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఆరోపించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న మీడియా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లాలో 240 గ్రామ పంచాయతీలు ఉంటే 15 మంది ఏకగ్రీవమయ్యారన్నారు. స్థానిక సంస్థల్లో 80శాతం స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీలోనూ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మెదక్, సిద్దిపేట జిల్లాల ఇన్‌చార్జి ముజాయిత్ అలీ ఖాన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మెదక్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

● మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ

కవాడిగూడ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని జీహెచ్‌ఎంసీ కార్యాలయ సమీపంలో వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, వేముల రామకృష్ణ విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మిట్ల పేరుతో రూ.వేల కోట్లు వృథా చేయడం కాదని విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆలోచించాలని సూచించారు. రాష్ట్రంలోని 12.75లక్షల మంది విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజుల బకాయిలు దాదాపు రూ.10వేల కోట్లు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఫీజులు కట్టాలని ఒత్తిడి తీసుకువస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో బీసీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఇచ్చే నిధులను ఆపి వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు ఫీజుల బకాయిల కోసం పాదయాత్ర చేసిన విద్యార్థి నాయకులు రాకేష్, పవన్, మోహన్, సాయి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ తదితరులు

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

● బీజేపీ నేతల ఆందోళన

కుత్బుల్లాపూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ కైసర్‌నగర్ చౌరస్తాలోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. అక్రమం నిర్మిస్తున్న నిర్మాణదారులకు సర్కిల్ అధికారులు వత్తాసు పలుకుతున్నారంటూ సోమవారం బీజేపీ నేతలు గాజులరామారం సర్కిల్ కార్యాలయం ఎదుట ప్లకార్డులు పట్టుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొన్ని రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా 20 షెడ్లను నిర్మిస్తున్నారని అధికారులకు గతంలో ఫిర్యాదు చేశామని, వారిపై చర్యలు తీసుకోకుండా కేవలం నోటీసులిచ్చి చేతులు దులుపుకున్నారని, అక్రమ నిర్మాణదారులకు సర్కిల్ అధికారులు అండగా నిలుస్తున్నారని వారు ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ఆకుల సతీష్, జైశంకర్‌గౌడ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.


గాజులరామారం సర్కిల్ కార్యాలయం ముందు ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేస్తున్న బీజేపీ నేతలు

టీటీఏ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

● నేటి నుంచి 23 వరకు
● 25న శిల్పకళావేదికలో పదో వార్షికోత్సవం

పంజాగుట్ట, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అమెరికా తెలుగు సంఘం(టీటీఏ) ఆధ్వర్యంలో నేటి నుంచి 23 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సేవా, సాంస్కృతిక, వ్యాపార, విద్య, ఆరోగ్య, ఆధ్యాత్మిక, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు నవీన్‌రెడ్డి మలిపెద్ది తెలిపారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సేవా డేస్ సలహాదారు డాక్టర్ ద్వారకనాథ్‌రెడ్డి, సమన్వయకర్త విశ్వ కంది, ఉపాధ్యక్షుడు నర్సింహ పెరుక, డి.జ్యోతిరెడ్డి, స్వాతి చెన్నూరి, ప్రవీణ్ చింత, డాక్టర్ నర్సింహారెడ్డి దొంతిరెడ్డితో కలిసి రాష్ట్రంలో నిర్వహించనున్న సేవా కార్యక్రమాల బ్రోచర్‌ను ఆవిష్కరించి, వివరాలు వెల్లడించారు. అమెరికాలోని 32 రాష్ట్రాల్లో సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా పలు కార్యక్రమాలు, ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి అమెరికాలో టీటీఏ మెగా కన్వెన్షన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. 2026 జూలై 17 నుంచి 19 వరకు అమెరికా నార్త్ కరోలినాలోని చార్లోట్టేలో మెగా కన్వెన్షన్ నిర్వహించేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. 25న మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో టీటీఏ పదో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో అడ్వైజరీ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ విజయ్ పాల్‌రెడ్డి, కో-చైర్మన్ డాక్టర్ మోహన్‌రెడ్డి, డాక్టర్ వాణి గడ్డం, రమాకుమారి, సంగీతరెడ్డి, అప్పిరెడ్డి పాల్గొన్నారు.


సేవా కార్యక్రమాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న తెలంగాణ అమెరికా తెలుగు సంఘం నాయకులు

నేడు చింతల్‌లో విజయ్ దివస్


గిరిధర్

కుత్బుల్లాపూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రతియేటా నిర్వహించే బీఆర్ఎస్ విజయ్ దివస్‌ను మంగళవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ యువజన నాయకుడు గిరిధర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు చింతల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద విజయ్ దివస్ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, జిల్లా పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారని ఆయన తెలిపారు. ఉదయం 10.30గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాని గిరిధర్ పిలుపునిచ్చారు.


హ్యాకథాన్ వేడుకల్లో పాల్గొన్న వివిధ దేశాల ప్రతినిధులు, విద్యార్థులు

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రారంభం

దుండిగల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): దుండిగల్‌లోని ఎంఎల్ఆర్‌టీఎం ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరగనున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 గ్రాండ్ ఫినాలేను ముఖ్య అతిథులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా.శ్రీధర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 60కి పైగా మోడల్ సెంటర్లలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. స్టార్టప్, పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసే విధంగా హ్యాకథాన్ నిర్వహణ ఉంటుందని తెలిపారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025లో 1,360 జట్లు, 8,160 మంది పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మురళీప్రసాద్, ఏఐసీటీఈ ప్రతినిధి ఇమామ్ జాఫర్, కార్యక్రమ నిర్వాహక బృందం డా.ఎస్పీ జానీ, ప్రసాద్, రాజ్‌కిషోర్, వివిధ విభాగాల అధిపతులు, దేశ నలుమూలలు నుంచి వచ్చిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణం నిలిపిన మార్షల్

● సీపీ, జాయింట్ సీపీ అభినందన


శివకుమార్‌ను అభినందిస్తున్న సైబరాబాద్ జాయింట్ సీపీ డా.భూపాల్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సీపీఆర్ చేసి ఓ వ్యక్తి ప్రాణం నిలిపిన జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్ శివకుమార్‌ను సోమవారం సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, జాయింట్ సీపీ, ట్రాఫిక్ డా. గజరావు భూపాల్‌లు అభినందించారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూరారం చౌరస్తాలో రహీం అనే వ్యక్తి శుక్రవారం ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్ శివకుమార్ వెంటనే స్పందించి అతడికి సీపీఆర్ చేశాడు. కొద్ది సేపటికి అతడు స్పృహలోకి రావడంతో, శివకుమార్ అతణ్ణి పక్కనే ఉన్న దవాఖానకు తరలించారు. శివకుమార్ సకాలంలో స్పందించి సీపీఆర్ చేయడం, ఆ తర్వాత వైద్యులు చికిత్స అందించడంతో రహీం కోలుకున్నాడు. పోలీసులు శాంతి భద్రతలను కాపాడడంలోనే కాదు ఇలాంటి సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలని సీపీ పోలీసులకు సూచించారు.



పద్మానగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మ్యాన్‌హోల్ మరమ్మతుకు ముందు, తర్వాత దృశ్యాలు

మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్-2 తెలంగాణ తల్లి చౌరస్తా, తదితర కాలనీలలో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ ధ్వంసమై ప్రమాదకరంగా మారాయి. ఈ నేపథ్యంలో ధ్వంసమైన మ్యాన్‌హోల్స్.. ప్రమాదాల బారిన ప్రజలు అనే శీర్షికన ఈ నెల6న ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. స్పందించిన అధికారులు సోమవారం ధ్వంసమైన మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేయించారు.

డంపింగ్ యార్డులా మారిన రోడ్డు



అధికారుల అలసత్వం.. పాలకుల నిర్లక్ష్యంతో రహదారులు డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. గాజులరామారం, సూరారం డివిజన్‌ల మధ్య ఉన్న నెహ్రూనగర్, హెచ్‌ఏఎల్‌కాలనీని కలిపే రహదారిలో శ్మశానవాటిక ఉంది. శ్మశానవాటిక ప్రహరీని ఆనుకుని స్థానికులు ఇష్టారాజ్యంగా చెత్తను వేస్తుండడంతో నడవడానికి దారి లేకుండా పోతుంది. ఈ రహదారిలో వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందేనని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధితఅధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చెత్త సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

- షాపూర్‌నగర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి హరిబాబు : 99854 11086